క్లుప్తంగా

కొత్తగా పోడు చేయొద్దు

ఖానాపురం : కొత్తగా పోడు భూములను సాగు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎఫ్ఆర్‌ఓ బల్లిడి రమేష్ హెచ్చరించారు. ఈ మేరకు మండలంలోని బండమీది మామిడితండా శివారులో నూతన పోడు సాగును ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వారం రోజులుగా పాత పోడు విషయంలో తగాదాలు జరుగడంతో కొంత మంది నూతనంగా పోడు సాగు చేస్తున్నారని అన్నారు. దీంతో సుమారు 20మందిపై కేసులు నమోదు చేశామన్నారు. తెలంగాణ ప్రభుత్వం గతంలో పోడు సాగు చేస్తున్న వారికి హక్కు పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. నూతనంగా పోడు సాగు చేయకుండా అటవీశాఖ అధికారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామకమిటీ ఎన్నిక



సంగెం : మండలంలోని తీగరాజుపల్లి గ్రామ మున్నూరుకాపు సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా అడ్డూరి జితేందర్, ఉపాధ్యక్షుడిగా రంగరాజు బాబురావు, ప్రధాన కార్యదర్శిగా మహేష్ చంద్ర, సహాయ కార్యదర్శిగా ప్రభాకర్, కోశాధికారిగా రాజు, స్టీరింగ్ కమిటీ సభ్యులుగా అశోక్, ప్రమోద్, రత్నాకర్, ఇంద్రమ్మ, ప్రేమ్‌సుందర్, అనిల్‌కుమార్ సలహాదారులుగా బాబురావు, వెంకటేశ్వర్లు, భిక్షపతి, శ్యాంసుందర్, వెంకటేశ్వర్లు, నర్సింహస్వామి, రఘులను ఎన్నుకున్నారు.

బీటీరోడ్డు పనులు ప్రారంభం



ఖానాపురం : మండలంలోని పర్శనాయక్ తండాకు వెళ్లే బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం సర్పంచ్ వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐటీడీఏ నుంచి రూ.1.70కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వీరయ్య, శంకర్, శ్రీనివాస్, దేవేందర్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ అడుగు జాడల్లో నడవాలి



సంగెం : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సూచించిన మార్గంలో నడవాలని జెడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గవిచర్ల బస్టాండ్ కూడలిలో అంబేడ్కర్ విగ్రహ స్థాపనకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయసాధనకు కృషి చేసినపుడే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గూడ సంపత్‌రెడ్డి, ఉప సర్పంచ్ చెన్నూరి యాకయ్య, బాషిపాక భాస్కర్, రాములు, వేణు, సుమన్, హరిష్, రమేష్, సంపత్, కార్యవర్గ సభ్యులు, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

కరపత్రాల పంపిణీ

రాయపర్తి : మండలంలోని తిర్మలాయపల్లి, గన్నారం గ్రామాల్లో ఆదివారం మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గడ్డం నరేందర్, బీజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి నూనె అనిల్ తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేసినట్లు తెలిపారు.

త్రైత సిద్ధాంతంపై ప్రచారం



నల్లబెల్లి : ఆషాడమాసంలో వస్తున్న గురుపౌర్ణమి పర్వదినోత్సవానికి శ్రీకృష్ణుడే ఆరాధ్యుడని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞానవేదిక జిల్లా అధ్యక్షుడు ఓం ప్రకాష్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని నారక్కపేటలో ఆదివారం త్రైత సిద్ధాంత భగవద్గీత, వేదసారంశ గ్రంథాలపై ఆదివారం ప్రచారం నిర్వహించారు. కిరణ్ చారి, రావణచారి, విక్రమచారి, ప్రేమ్ కుమార్, నిర్మల, అక్షయ, శశిరేఖ, రోహిణి పాల్గొన్నారు.

'తప్పుడు ప్రచారం తగదు'

ఖానాపురం: నర్సంపేట పట్టణంలోని ఓ పాఠశాలపై కొంత మంది చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని సర్పంచ్ బూస రమఅశోక్‌యాదవ్ కోరారు. ఈ మేరకు ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల్లో 'పట్టాల' సంబురం

- 30 నుంచి పంపిణీకి చర్యలు
- 7,333 ఎకరాలకు 3,271 మందికి పోడు పట్టాలు
- గిరిజనేతరులకు మొదట నిరాశే..



పోడు భూములను సర్వే చేస్తున్న జేపీఎస్ యుగేందర్ (ఫైల్)

ఖానాపురం : ఎంతో కాలంగా పోడు సాగుచేస్తున్న గిరిజన రైతులకు తెలంగాణ సర్కారు తీపికబురు చెప్పింది.. ఈ నెల 30నుంచి ఖాస్తులో ఉన్న గిరిజన రైతులకు భూమి పట్టాలు అందించేందుకు సిద్ధమైంది.గతంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో పోడురైతులకు పట్టాలు అందాయి.. ఆ తర్వాత పోడురైతులకు పట్టాలు అందలేదు.. దీంతో తమకు పట్టాలు అందేనా అంటూ పోడు రైతులు ఎదురు చూశారు.. కానీ తెలంగాణ ప్రభుత్వం గిరిజన రైతులు సాగు చేసుకుంటున్న భూములకు సొంత హక్కు పత్రాలు అందజేసేందుకు సమయాత్తం అవుతుండటంతో గిరిజనుల్లో సంతోషం వ్యక్తం అవుతుంది.

ఖానాపురం మండల వ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లోని రైతులతో పాటు గిరిజనేతర రైతులు పోడు భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.. 2005 సంవత్సరం లోపు పోడు సాగు చేసుకొని వాటిపైనే ఆధారపడి వ్యవసాయాన్ని సాగిస్తున్నారు. ఇలా పోడు భూములను సాగు చేసుకుంటున్న రైతులకు భూమి హక్కులు కల్పించాలనే ఉద్దేశంతో రైతులకు శుభవార్త తెలిపింది. గిరిజన ప్రాంతాల్లో భూములు సాగు చేసుకుంటున్న రైతులు హక్కుపత్రాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని 2021, నవంబర్‌లో ప్రభుత్వం సూచించింది. దీంతో మండలవ్యాప్తంగా 3,886 మంది గిరిజన రైతులతో పాటు గిరిజనేతర రైతులు కూడా దరఖాస్తులు చేసుకున్నారు. దీంతో పోడు భూముల్లో సర్వేలు పూర్తి చేసి 2022,నవంబర్‌లో గ్రామసభల్లో 3,354 మంది దరఖాస్తులను ఆమోదం తెలిపి డీఎల్‌సీ కమిటీకి పంపారు. అక్కడి నుంచి ఉన్నతాధికారులకు పంపగా మైనర్లు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, అర్హతలేని వారి 83మంది దరఖాస్తులను గుర్తించి తొలగించారు. చివరిగా 3,271మందికి చెందిన 7,333 ఎకరాలకు ఆమోదం లభించి పట్టాలు జారీచేసినట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చిన పట్టాలు కలెక్టరేట్‌లో పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు అధికారులు, ప్రజాప్రతినిధులు తెలుపుతున్నారు. తయారైన పట్టాలను ఈనెల 30నుంచి పోడురైతులకు పంపిణీ చేసేందుకు అధికారులు సమయాత్తం అవుతున్నారు. దీంతో గిరిజన ప్రాంతాల్లోని రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.

రెండు ఎకరాలకు వచ్చింది



సుమారు 30ఏళ్ల నుంచి ఏడు ఎకరాల పోడు భూమి సాగు చేస్తున్నాను. ఇందులో నాటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి హయాంలో రెండు ఎకరాలకు మాత్రమే పట్టా వచ్చింది. ఆ తర్వాత తెలంగాణ సర్కార్ ఏర్పడిన తర్వాత పట్టాలు వస్తాయని సంతోష పడ్డాం. ఇప్పుడు ఎకరంన్నరకు మాత్రమే సర్వే చేశారు. మిగతా భూమికి కూడా సర్వే చేస్తే బాగుండేది. మళ్లీ భవిష్యత్‌లో ఇస్తారో..లేదో.. ఉన్న దాంట్లో కొంత భూమికైనా పట్టాలు రావడం ఆనందంగా ఉంది.

- బానోత్ ఈర్య, చిలుకమ్మతండా

అన్ని వర్గాలను ఆదుకోవడమే ధ్యేయం

ఎమ్మెల్యే అరూరి రమేష్



సమావేశంలో మాట్లాడుతున్న అరూరి రమేష్

వర్ధన్నపేట : బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలను ఆదుకోవడమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. ఆదివారం వర్ధన్నపేటలోని వడ్డెర కాలనీలో రూ.15లక్షల వ్యయంతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రమేష్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అరూరి మాట్లాడుతూ.. వర్ధన్నపేట నియోజకవర్గాన్ని గతంలో ఏ ప్రభుత్వంలో చేయలేని అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. వర్ధన్నపేట గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా అభివృద్ధి చేసి కోట్లాది రూపాయల నిధులతో అన్ని ఆధునిక సౌకర్యాలు కల్పించి పట్టణంగా రూపు దిద్దుతున్నామన్నారు. అదే విధంగా కోనారెడ్డి చెరువు కట్ట తెగిపోవడంతో రూ.14 కోట్ల వ్యయంతో పటిష్టమైన మరమ్మతులు చేపట్టి కొత్తగా తూముల నిర్మాణంతో పాటు కట్టను పటిష్టం చేస్తున్నామన్నారు. మున్సిపల్ భవన నిర్మాణం, సమీకృత మార్కెట్, ప్రభుత్వ ఆస్పత్రి 100పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ అంగోత్ అరుణ, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, 7వ వార్డు కౌన్సిలర్ పాలకుర్తి సుజాత సారంగపాణి, కౌన్సిలర్లు కోదాటి పద్మ దేవేందర్‌రావు, పూజారి సుజాత రఘు, మార్కెట్ కమిటీ చైర్మన్ స్వామిరాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి, అల్లమనేని మోహన్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ రాజేష్‌ఖన్నా, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, వడ్డెర సంఘం పెద్దలు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలి



మాట్లాడుతున్న వెంకన్న

నెక్కొండ : అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను రక్షించడంతోపాటు భూమిలేని పేదలకు పంచాలని సీపీఎం మండల కార్యదర్శి ఈదునూరి వెంకన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఆదివారం అన్యాక్రాంతమవుతున్న భూముల్లో సీపీఎం ఆధ్వర్యంలో పేదలు గుడిసెలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 436సర్వే నంబరులో 4.38 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా పూర్తిగా ఆక్రమణకు గురైందన్నారు. అలాగే 32 సర్వే నంబరులో 33ఎకరాల ప్రభుత్వ భూమిని పలుకుబడి ఉన్న నాయకులు భూఆక్రమణకు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రభుత్వ భూముల్లో మండల కేంద్రానికి చెందిన 300మంది నిరుపేదలు గుడిసెలు వేసుకున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను అనుభవిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, పేదలను గుర్తించి ఇళ్ల స్థలాలకు కేటాయించాలని ఆయన కోరారు. నాయకుడు పలుసం ముత్తయ్య, సీఐటీయూ నాయకుడు వెంకటయ్య పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై కేంద్రం నిర్లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న మంద రాజు

నర్సంపేట : ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మంద రాజు, ఎంఎస్పీ జాతీయ నాయకుడు కల్లెపల్లి ప్రణయ్‌దీప్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల అత్యవసర సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. 29సంవత్సరాలుగా వర్గీకరణ కోసం చేస్తున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమం చివరి దశకు చేరుకుందన్నారు. ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా మందకృష్ణ త్వరలో చలో హైదరాబాద్ పేరుతో దేశ వ్యాప్తంగా లక్షలాది మందితో బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. మరో సారి మాదిగలంతా చైతన్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మార్పీఎస్, నూతన ఎంఎస్పీ అనుబంధ సంఘాల గ్రామ, మండల కమిటీలను ఏర్పాటు చేసి చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కట్ల రాజశేఖర్, తడుగుల విజయ్, ముక్కెర ముకేష్, మునిగే యాకూబ్, గుంపుల మాలతి, కొల్కనూరు నిరంజన్, మాదాసి బాబు, బోయిని నారాయణ, గుండేటి వీరేష్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

గేట్ దాటాలంటే గండమే..



వర్ధన్నపేట : వర్ధన్నపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రధాన గేట్ వద్ద డ్రెయినేజీ నిండి వర్షపు నీరు నిలిచి ఉండడంతో ఆస్పత్రికి రోగులు వెళ్లాలంటే భయపడుతున్నారు. శనివారం కురిసిన చిరు జల్లులకే నీరు నిల్వడంతో ఆదివారం రోగులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆస్పత్రి యాజమాన్యం పట్టించుకోక పోవడంతో రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ఆస్పత్రి ఆవరణ అంతా అపరిశుభ్రంగా ఉంటుందని దీంతో దుర్వాసన వస్తోందని ఆందోళన చెందుతున్నారు. ఆస్పత్రిలో సరైన సౌకర్యాలు కల్పించాలని, ఆస్పత్రి ఆవరణం శుభ్రంగా ఉంచాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్లాస్టిక్ నివారణకు చర్యలు



జూట్ బ్యాగులను పంపిణీ చేస్తున్న బాధ్యులు

వర్ధన్నపేట : ప్లాస్టిక్‌ను నివారించడంతో పాటు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని ఇందులో భాగంగా ఇంటింటికి జూట్ బ్యాగ్‌లు పంపిణీ చేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ, 10వార్డు కౌన్సిలర్ తుమ్మల రవీందర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 10వ డివిజన్‌లో ఇంటింటికి జూట్ బ్యాగ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ప్రతీ కుటుంబానికి జూట్ బ్యాగులను అందజేసి ప్లాస్టిక్ కవర్లు వాడకుండా కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు కొండేటి సంపత్, మహేందర్, కంజర్ల రవికుమార్, నందిసాక బాస్కర్, ఎర్ర శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సందీప్

నర్సంపేట : రాష్ట్ర ప్రభుత్వం విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సందీప్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009సంవత్సరంలో తీసుకువచ్చిన విద్యాహక్కు చట్టం ప్రకారం కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఫీజులో 25శాతం రాయితీ ఇవ్వాలని, అదే విధంగా జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజు మాఫీ చేయాలని కోరారు. ఎలాంటి అనుమతి లేకుండా అడ్మిషన్ తీసుకుని పాఠశాలలు నడిపిస్తున్న వాటిపై కఠిన చర్యలు తీసుకుని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు పాఠశాలల్లో బుక్‌స్టాల్స్‌ను నియంత్రించి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి, కనీస అవసరాలు, మరుగుదొడ్లు, మంచినీరు, బెంచీలు, విద్యుత్ సౌకర్యం తక్షణమే అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ నాన్ టీచింగ్, ఎంఈఓ పోస్టుల భర్తీ చేయాలని అన్నారు. తక్షణమే విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయకుంటే యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ సమ్మెట వర్షన్, జిల్లా నాయకులు రవళి, రమేష్ పాల్గొన్నారు.

పరామర్శ

చెన్నారావుపేట : మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త దయ్యాల పెద్దసాంబయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. కాగా పెద్దసాంబయ్య మృతదేహంపై మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పర్వతగిరి : మండలంలోని దేవీలాల్‌తండాకు చెందిన గుగులోత్ దేవన్న ఇటీవల పురుగుల మందు తాగి ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా, సర్పంచ్ చింతపట్ల మాలతిసోమేశ్వర్‌రావు, ఎంపీటీసీ రాజు ఆదివారం ఎంజీఎంకు వెళ్లి దేవన్నను పరామర్శించారు.

సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం..



పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న క్లబ్ బాధ్యులు

వర్ధన్నపేట : వాసవీ, వనితా క్లబ్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు కొనసాగించి ఆదర్శంగా నిలుస్తామని వర్ధన్నపేట వాసవీ, వనితా క్లబ్ అధ్యక్షురాలు యాంసాని రాధిక అన్నారు. ఆదివారం వాసవీ, వనితా క్లబ్ ద్వారా డాన్ టూ డస్క్(ఉదయం నుంచి సాయంత్రం వరకు) చేపట్టే సేవా కార్యక్రమాల్లో భాగంగా వర్ధన్నపేట పట్టణంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో భక్తులు కూర్చునేందుకు సిమెంట్ బెంచీల బహూకరించడంతో పాటు మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అందరం ఐక్యంగా ఉండి పట్టణంలో తమ వంతు కృషిగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని తీర్మానం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అడ్డగూడి లావణ్య, కోశాధికారి పెనుమాటి హైమావతి, సభ్యులు శ్రీరాం రాజేశ్వరి, పెనుమాటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఉద్యమించాలి



సమావేశంలో మాట్లాడుతున్న మదన్‌కుమార్

దుగ్గొండి : ముదిరాజ్‌లంతా ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం ఉద్యమించాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండాల మదన్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకం ప్రతి ముదిరాజ్ కుటుంబానికి అందాలన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. అనంతరం ఇటీవల మృతి చెందిన బండారి రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు పొన్నం మొగిలి, జినుకల కొమ్మాలు, దండు చిరంజీవి, దండు నర్సయ్య, ముత్యాల స్వామి, రవి, తెప్ప శంకర్, మేక రాజుకుమార్, దండు రాజు, అనిల్, జటబోయిన ప్రభాకర్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం



సంగెం : మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన ఇసంపల్లి సుమన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా ఆదివారం రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు సుమన్ కుటుంబాన్ని పరామర్శించి రూ .5వేల ఆర్థిక సాయం చేశారు. పసునూరి సారంగపాణి, సర్పంచ్ గూడ కుమారస్వామి, ఎంపీటీసీ రాణి మొగిలి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో..



చెన్నారావుపేట : మండలంలోని జల్లీ గ్రామానికి చెందిన వర్థెల్లి స్వరూప ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా బాధిత కుటుంబానికి గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రూ.5,000 ఆర్థికసాయం అందించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చీకటి రాజశేఖర్‌గౌడ్, పులి రమేష్‌గౌడ్, గంధం లెనిన్, చీకటి రాజేష్, తండ రమేష్, ఆరెల్లి రాజు, కొంకాల గౌతమ్, అజిత్ ఉన్నారు.

జోరుగా వ్యవసాయ పనులు



రాయపర్తి : వరి నాట్లు వేస్తున్న కూలీలు



దుగ్గొండి : నాచినపల్లిలో బోదె పద్ధతిలో పసుపు దుంపలు నాటుతున్న మహిళలు

దుగ్గొండి/పర్వతగిరి/రాయపర్తి : జిల్లాలో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. రైతులు విత్తనాలు, ఎరువులను సిద్ధం చేసుకుంటున్నారు. మోస్తారు వర్షాలు కురవడంతో పత్తి, మొక్కజొన్న, పసుపు పంటలు వేస్తున్నారు. ముందస్తుగా బావులు, బోర్ల కింద వరినార్లు పోసుకున్న అన్నదాతలు నాట్లు వేసే పనుల్లో నిమగ్నమయ్యారు. రాయపర్తి మండల కేంద్రం నుంచి కొండూరుకు వెళ్లే రహదారిలో ఆదివారం వరి నాట్లు వేశారు. ఈసారి జిల్లా వ్యాప్తంగా 2.38 లక్షల ఎకరాల్లో పత్తి, 1.1 లక్షల ఎకరాల్లో వరి, 15,000 ఎకరాల్లో పసుపు, 25 వేల ఎకరాల్లో మిరప, నాలుగు వేల ఎకరాల్లో మొక్కజొన్న, 33 వేల ఎకరాల్లో ఇతర పంటలు సాగు అవుతాయని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

కౌశిక్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి

చెన్నారావుపేట : ముదిరాజ్‌లను అవమాన పరిచే విధంగా మాట్లాడిన పాడి కౌశిక్‌రెడ్డి వెంటనే ముదిరాజ్‌లకు వెంటనే క్షమాపణ చెప్పాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావుల జగదీశ్వర్ ప్రసాద్, జిల్లా యూత్ కన్వీనర్ కాట కుమారస్వామిలు డిమాండ్ చేశారు. ఈ మేరకు జల్లి గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కౌశిక్‌రెడ్డి ఏర్పాటు సమావేశంలో ఓ మహిళ అభివృద్ధి పథకాలపై ప్రశ్నిస్తుంటే జర్నలిస్ట్ బండి అజయ్ ముదిరాజ్ కెమెరా లాక్కోవడమే కాకుండా తన గెస్ట్ హౌస్‌కు తీసుకెళ్లి రెండు గంటలు అసభ్యపదజాలంతో దూషిస్తు హింసించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కౌశిక్‌రెడ్డిపై న్యాయపరమైన విచారణ చేసి ఎమ్మెల్సీ పదవి నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు హంస భద్రయ్య, సంఘం అధ్యక్షుడు యాట సుధాకర్, రాజు, స్వామి, ఐలయ్య ఉన్నారు.

గోశాలలకు ఉచితంగా పశుగ్రాసం అందించాలి



లేగదూడలను పంపిణీ చేసిన మహేష్‌అగర్వాల్

రాయపర్తి : రాష్ట్రంలోని గోశాలలకు ఉచితంగా పశుగ్రాసాన్ని అందించాలని తెలంగాణ గోశాలల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్‌అగర్వాల్ కోరారు. బాలాజీతండా గ్రామ పరిధిలోని బీల్ నాయక్‌తండాలో శివశక్తి గోశాల ఆధ్వర్యంలో 10 మంది రైతులకు ఆదివారం ఉచితంగా లేగదూడలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేష్‌అగర్వాల్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పశువులకు నీటితోపాటు పశుగ్రాసం కొరత ఉందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతీ పార్టీ నుంచి కనీసం ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లను గోరక్షకులకు ఇవ్వాలని, గవర్నర్ కోటా నుంచి గోరక్షకులను ఎమ్మెల్సీగా నియమించాలని కోరారు. ప్రతీఒక్కరు గోవులను సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంట్ దుర్గం రోజా, సర్పంచ్ బానోతు కౌసల్యహనుమానాయక్, గోశాల ప్రతినిధులు మాంజ్యా, భాస్కర్, రైతులు పాల్గొన్నారు.

గీతకార్మికులకు మోకు, మోపెడ్ ఇవ్వాలి



వినతిపత్రం అందజేస్తున్న మోకుదెబ్బ నాయకులు

నర్సంపేట : ప్రమాద భరితంగా వృత్తిని నిర్వహిస్తున్న గీతకార్మికుల రక్షణకు మోకు, మోపెడ్‌లను మంజూరు చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు హైదరాబాద్ కోకాపేటలో గౌడ ఆత్మీయ భవనం ప్రారంభానికి విచ్చేసిన బీసీ ప్రిన్సిపల్ సెక్రటరీ, తాడి కార్పొరేషన్ చైర్మన్ బుర్ర వెంకటేశంకు ఆదివారం మోకుదెబ్బ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యాదాద్రి జిల్లా మోకు దెబ్బ అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మంద రామారావు, సిద్దిపేట జిల్లా నాయకులు ముత్యం నర్సింహులుగౌడ్, సురేష్‌గౌడ్, శీలం వీరన్నగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రాయపర్తి : మండలకేంద్రంలోని ప్రగతి హైస్కూల్‌లో 2003-04సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకు పాఠాలు బోధించిన పూర్వ ఉపాధ్యాయులు ఆసియానాజ్, సంజీవ్, సురేష్, ఖమ్మం ఏకాంబరం, సరికొండ శ్రీనివాస్‌రెడ్డి, అస్గర్‌అలీలను సత్కరించారు. పూర్వ విద్యార్థులు ముఖేష్, బూర్గు నవీన్, మురళి, స్వాతి, ఆయేషా సిద్దిగా, హరిణి, సమత, నవత, కీర్తన, సాధిక్, రాజు, రమేష్ పాల్గొన్నారు.